చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు వారి పాలిట పెనుశాపాలుగా మారొద్దన పవిత్రమైన ఆశయంతో ఈ మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు పీడియాట్రిక్ స్పెషలిస్టు డా.ప్రదీప్ కుమార్ తెలిపారు. గుండెలో రంధ్రాలు, గుండె నిర్మాణం సరిగా లేకపోవడం, రక్తనాళాలు తేడాగా ఉండటం, తదితర హృదయ సంబంధ లోపాలకు ఈ వైద్య శిబిరంలో సరైన చికిత్స పద్ధతులు తెలియజేస్తారని తెలిపారు. ఇప్పటి దాకా చిన్నారుల హృదయ సంబంధ వ్యాధులకు హైదరాబాద్, ముంబై, బెంగుళూరు లాంటి మెట్రో నగరాలకు పరుగులు పెట్టి లక్షలాది రూపాయలు ఖర్చుచేసి భారంగా గడుపుతున్న తల్లిదండ్రులకు ఇక నుండి ఇలాంటి భారంలేకుండా ఖమ్మంలోనే ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. హైదరాబాద్ స్టార్ హాస్పిటల్‌లో పిల్లల హృదయ రోగ వైద్య నిపుణులుగా ప్రఖ్యాతిగాంచిన డా. రాజేష్ బాబు గుడిపాటి ఈ వైద్య శిబిరంలో పాల్గొంటున్నారని డా.ప్రదీప్‌కుమార్ తెలిపారు.

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

# చిట్టి గుండెలకు గట్టి భరోసా



## శ్రీ అభయ హాస్పిటల్స్‌లో ఈ నెల 13న చిన్నారులకు ఉచిత వైద్యశిబిరం



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

పసి హృదయం నేడు మాతృ గర్భంలోనే లయ తప్పుతోంది.. పుట్టుకతోనే వచ్చే గుండె సంబంధ వ్యాధులు పసి పిల్లల భవిష్యత్తుకు పెను శాపాలుగా మారుతున్నాయి. చిట్టి గుండెలో కనిపించే రంధ్రాలు వారి నిండు నూరేళ్ల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నాయి. వంశాం కురాల్లో కనిపించే గుండె జబ్బు వారి తల్లి దండ్రులకు తీరని శోకాన్ని మిగిలిస్తున్నాయి... అందుకే ఇలాంటి గుండె సంబంధింత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారుల గుండెలకు గట్టిభరోసా నిచ్చేందుకు ఖమ్మంలో ఈ నెల 13న శ్రీ అభయ హాస్పిటల్స్ వేదికగా చిన్నారుల హృదయ రోగ ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రముఖ పీడియాట్రిక్ స్పెషలిస్టు, కూరపాటి చిల్డ్రన్స్ స్పెషాలిటీ హాస్పిటల్, కేవీఆర్ శ్రీ అభయ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సంయుక్తంగా చిన్నారుల గుండె సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పిల్లల గుండె వైద్య నిపుణులు డా. రాజేష్‌బాబు గుడిపాటి ఈ వైద్య శిబిరంలో తమ వైద్య సేవలు అందించేందుకు ఈ నెల 13న ఈ మెగా మెడికల్ క్యాంపులో పాల్గొం టున్నారని డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ కెరటం న్యూస్ ప్రతినిధికి తెలిపారు.

**చిట్టి గుండె లయ తప్పకుండా ఉండాలని..**

చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు వారి పాలిట పెనుశాపాలుగా మారొద్దన పవిత్రమైన ఆశయంతో ఈ మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు పీడియాట్రిక్ స్పెషలిస్టు డా.ప్రదీప్‌కుమార్ తెలిపారు. గుండెలో రంధ్రాలు, గుండె నిర్మాణం సరిగా లేకపోవడం, రక్తనాళాలు తేడాగా ఉండటం, తదితర హృదయ సంబంధ లోపాలకు ఈ వైద్య శిభిరంలో సరైన చికిత్స పద్ధతులు తెలియజేస్తారని తెలిపారు. ఇప్పటి దాకా చిన్నారుల హృదయ సంబంధ వ్యాధులకు హైదరాబాద్, ముంబై, బెంగళూరు లాంటి మెట్రో నగరాలకు పరుగులు పెట్టి లక్షలాది రూపాయలు ఖర్చుచేసి భారంగా గడుపుతున్న తల్లిదండ్రులకు ఇక నుండి ఇలాంటి భారంలేకుండా ఖమ్మంలోనే ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించాలని నిర్ణయిం చినట్టు తెలిపారు. ప్రజలు ఈ సదవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా.ప్రదీప్ కూరపాటి తెలిపారు. హైదరాబాద్ స్టార్ హాస్పిటల్‌లో పిల్లల హృదయ రోగ వైద్య నిపుణులుగా ప్రఖ్యాతిగాంచిన డా. రాజేష్ బాబు గుడిపాటి ఈ వైద్య శిబిరంలో పాల్గొంటున్నారని డా.ప్రదీప్‌కుమార్ తెలిపారు. ప్రధానంగా పుట్టుకతో వచ్చే గుండె సమస్యలు, గుండెలో రంధ్రాలు, వాల్స్ ఇబ్బందులు, హార్ట్ బ్లాక్, చిన్నారుల గుండె వేగంగా కొట్టు కోవడం, లేదా నెమ్మదిగా కొట్టుకోవడం, మళ్లీ మళ్లీ ఊపిరి తిత్తులకు ఇన్‌ఫెక్షన్ సోకడం తదితర సమస్యలకు ఇక్కడ మెగా ఉచిత వైద్య శిబిరంలో పరిష్కార మార్గం చూపుతారని డా. ప్రదీప్ తెలిపారు. ఖమ్మం వేదికగా మొట్టమొదటి సారి జరుగుతున్న ఈ మెగా ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకుని ప్రతీ ఒక్కరూ ఉచిత వైద్య సేవలు పొందాలని డా.ప్రదీప్ అన్నారు.